A1TV NEWS

APTEL 2023/16425

నేటి ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)
సెల్: 8121133006
9494220260
ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 189 ఆదివారం 11 ఫిబ్రవరి 2024 పేజీలు 4. వేల :4 /

# బిజెపి ఆశీస్సులు లేకపోతే..
# ఏపీలో పార్టీలకు మనుగడ లేదా..?

ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 10

బిజెపి విషయంలో బిజెపి వ్యూహం ఏమిటో ఎవరికి అర్థం కావడం లేదు. ఏపీలో బీజేపీకి సొంతంగా ఒక్క సీటు గెలుచుకునే అంత బలం లేకపోయినా, ప్రధాన పార్టీలుగా ఉన్న వైసిపి , టిడిపి ,జనసేన లను తమ గ్రిప్ లో పెట్టుకోవడంలో సక్సెస్ అయ్యింది.ఏపీలో ఏ పార్టీ గెలిచినా, తప్పకుండా బీజేపీ కి మద్దతు ఇవ్వాల్సిన పరిస్థితిని సృష్టించింది. ఏపీలో టిడిపి అధికారంలోకి వచ్చినా, వైసిపి వచ్చినా, కేంద్రంలో బిజెపికి మద్దతు పలకాల్సిన పరిస్థితి నెలకొంది. ఏపీలో ఏ పార్టీ బీజేపీ ని వ్యతిరేకించలేని పరిస్థితి. ప్రస్తుత అధికార పార్టీ వైసిపి పరోక్షంగా బిజెపికి అన్ని విషయాలలోనూ సహకారం అందిస్తుండగా , టిడిపి, జనసేన లు సైతం బిజెపిని వ్యతిరేకించే పరిస్థితి లేదు. వచ్చే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వచ్చినా, ఎక్కువ ఎంపీ స్థానాలను గెలుచుకున్నా , ప్రస్తుతం వైసీపీ మాదిరిగానే బిజెపికి సహకారం అందించాల్సిందే.

బిజెపితో కలిసి అధికారిక మిత్రపక్షంగా మారారని టిడిపి గట్టిగానే ప్రయత్నాలు చేస్తోంది. ఇక వైసిపి కూటమిలో చేరకపోయినా బీజేపీకి మిత్రపక్షంగానే కొనసాగుతామనే సంకేతాలు పంపిస్తోంది . బిజెపితో పొత్తులపై టిడిపి ఇప్పటి వరకు బహిరంగంగా మాట్లాడలేదు. ఎన్డీఏలో చేరేందుకు చంద్రబాబు ఆసక్తి చూపిస్తున్నారు.

కొద్దిరోజుల క్రితమే కేంద్ర హెూం మంత్రి అమిత్ షా , జెపి నడ్డాలతో చంద్రబాబు ఢిల్లీకి వెళ్లి భేటీ అయ్యారు. అయితే ఆ సమావేశాల్లో ఏ ఏ విషయాలపై చర్చించారు అనేది బయటకు రాకుండా జాగ్రత్త పడ్డారు. ఇక వైసీపీ అధినేత, ఏపీ సీఎం జగన్ సైతం ఢిల్లీకి వెళ్లి ప్రధాని నరేంద్ర మోదీ తో సమావేశం అయ్యారు. ఆయన ఏ విషయాలపై చర్చించారు అనేది సరైన క్లారిటీ లేదు. ఏపీలో ఉన్న 25 లోక్ సభ స్థానాల్లో ఎవరు గెలిచినా తమకు ఇబ్బంది లేదని, అన్ని పార్టీలు తప్పనిసరిగా తమకు మద్దతు ఇచ్చి తీరుతాయనే నమ్మకంతో ఉన్న బిజెపి ఏపీ రాజకీయ పార్టీలను పొత్తుల విషయంలో గందరగోళానికి గురిచేస్తూ పొలిటికల్ గేమ్ ఆడుతోంది.








## ముందస్తు ఎన్నికల షెడ్యూల్ విడుదల ఊహాగానాలకు చెక్ ..

ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 10: మార్చి రెండో వారంలోనే లోక్ సభ 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ - సన్నాహాలు చేస్తున్న కేంద్ర ఎన్నికల సంఘం 2019 లాగానే మార్చి రెండో వారంలో ఎన్నికల షెడ్యూల్ ను వెల్లడించేందుకు కమిషన్ వర్గాల సన్నాహాలు 2019లో మార్చి 10న ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన సీఈసీ ఈసారి షెడ్యూల్ ముందుగానే నోటిఫికేషన్ వెలువడుతుందని ప్రచారం ఫిబ్రవరి 20 తర్వాత ఎప్పుడైనా ఎన్నికల షెడ్యూల్ వెలువడుతుందంటూ ఊహాగానాలు ముందస్తు ఎన్నికల షెడ్యూల్ ఊహాగానాలను కొట్టి పారేస్తున్న ఎన్నికల కమిషన్ వర్గాలు - గతంలో లాగానే ఈసారి కూడా మార్చి రెండో వారంలోనే ఎన్నికల షెడ్యూల్ వెలువడుతుందంటున్న ఎలక్షన్ కమిషన్ వర్గాలు ఇప్పటి వరకు కేవలం ఏపీలోనే కేంద్ర ఎన్నికల సంఘం అధికారుల పర్యటన ఫిబ్రవరి 15 నుంచి 17 వరకు ఒరిస్సాలో ఎన్నికల సంఘం పర్యటన ఆ తరువాత బీహార్, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, యూపీల్లో పర్యటన ఫిబ్రవరి 15 నుంచి ప్రారంభమై మార్చి మొదటి వారం వరకు కేంద్ర ఎన్నికల సంఘం పర్యటన.

## ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలని పెరుగుతున్న డిమాండ్.

ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 10:

తెలుగు తీవీ పీవీ నరసింహారావు కు భారత రత్న ప్రకటించడంతో సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.అదే టైంలో మరో డిమాండ్ కూడా బలంగా వినిపిస్తోంది. అదే ఎన్టీఆర్ కు భారత రత్న ఇవ్వాలనే నినాదం. సీనియర్ ఎన్టీఆర్ అభిమానులంతా సోషల్ మీడియా వేదికగా ఈ నినాదాన్ని గట్టిగానే వినిపిస్తున్నారు. ఇందులో చాలా మంది ప్రముఖులు కూడా ఉన్నారు.



మాజీ ప్రదాని పీవీ నరసింహారావుకు దేశ అత్యున్నత పురస్కారం రావడంపై సినీ, రాజకీయ సహా అన్ని రంగాల ప్రముఖులు స్పందిస్తున్నారు. తెలుగు జాతి ఖ్యాతిని దశ దిశలా వ్యాప్తికి కారణమైన పీవీ లాంటి వాళ్లకు నిజంగా దక్కాల్సిన గౌరవంగా అభివర్ణిస్తున్నారు. అదే టైంలో తెలుగు జాతీ ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు ఎన్టీఆర్కి కూడా భారత రత్న ఇచ్చి ఉంటే తెలుగు నేల పులకించిపోయేదనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

ఎన్టీఆర్ కు భారత రత్న ప్రకటించాల్సిందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు సీనియర్ నటీ, రాజకీయ నాయకురాలు విజయశాంతి. ట్విటర్ వేదికగా పీవీకి భారత రత్న ఇవ్వడంపై స్పందించిన ఆమె... అదే గౌరవం ఎన్టీఆర్కు ఇవ్వాల్సిందని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, నటుడిగా ప్రజలకు చేసిన సేవలను గుర్తు చేసుకొని భారతరత్న ప్రకటించి ఉంటే యావత్ తెలుగు జాతి మరింత పులకించిపోయేదన్నారు.

ఎన్టీఆర్కు భారత రత్న ఇవ్వాలనే డిమాండ్ అన్ని పార్టీలు భుజానకెత్తుకోవాలని అభిప్రాయపడ్డారు విజయశాంతి. దీన్ని జాతీయ స్థాయిలోకి తీసుకెళ్లే పరిస్థితులు పుష్కలంగా ఉన్నాయన్నారు. పార్టీలకు అతీతంగా అందరూ ముందుకు రావాలని సూచించారు.

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తెలుగు ప్రజలు గర్వించదగ్గ నందమూరి తారక రామారావుకి భారతరత్న పురస్కారాన్ని ప్రదానం చేసే అంశాన్ని కూడా పరిశీలించాలని

ప్రధానమంత్రికి విజయవాడ ఎంపీ కేశినేని నాని రిక్వస్ట్ పెట్టారు. తెలుగు రాష్ట్రాలు, భారతీయ చలనచిత్రం, సమాజానికి ఆయన చేసిన విశేషమైన కృషి తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉందన్నారు. ఈ ప్రతిష్ఠాత్మక అవార్డుతో ఆయనను సత్కరించడం ఆయన వారసత్వానికి తగిన నివాళి అందించినట్టే అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజల ఈ చిరకాల డిమాండ్ని దయచేసి పరిశీలించాలన్నారు

## ప్రతిపక్షాలతో బిజెపి పొత్తు ఆపడం కోసం
## బ్రహ్మాస్త్రం వదిలిన జగన్..!


ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 10:

టీడీపి, జనసేన కూటమిలో బీజేపీ చేరకుండా ఉండేందుకు జగన్ రెడ్డి ఆఖరి రాగం పాడేశారని జాతీయ మీడియా వర్గాలు చెబుతున్నాయి. ప్రధానమంత్రితో జరిగిన భేటీలో ఆయన ..తాను నమ్మకమైన మిత్రుడినని కోరుకుంటే.. వెంటనే ఎన్డీఏలో చేరిపోతానని చెప్పినట్లుగా తెలుస్తోంది. అయితే ప్రధాని మోదీ అంశంపై ఎలాంటి స్పందనా వ్యక్తం చేయనట్లుగా చెబుతున్నారు. పార్లమెంట్ లో ప్రధాని మోదీ చాలా బిజీగా ఉన్నారు. అందుకే జగన్ రెడ్డితో పది నిమిషాలు మాత్రమే మాట్లాడారు. ఎక్కువ సమయం వెయిటింగ్ కే సరిపోయింది.

ఎన్డీఏలో చేరికపై జగన్ రెడ్డి చేసిన ప్రతిపాదనపై బీజేపీకి ఏ మాత్రం ఆసక్తి ఉన్నా%ూ% తదుపరి అమిత్ షాతో చర్చలు నిర్వహించి ఉండేవారని అనుకుంటున్నారు. అయితే అమిత్ షా జగన్ రెడ్డిని కలవలేదు. ఆయన పార్లమెంట్ లోనే ఉన్నప్పటికీ సమయం ఇచ్చేందుకు అంగీకరించలేదు. అంటే ఈ ప్రతిపాదనపై బీజేపీ సుముఖంగా లేదని చెబ్తున్నారు. జగన్ రెడ్డి చివరి అస్త్రంగా ఎన్డీఏలో చేరికపై ఆఫర్ ఇచ్చినా బీజేపీ స్పందించకపోవడం వైసీపీ వర్గాలకు షాక్ కు గురి చేసింది. లోక్ సభ సీట్లు ఎన్ని వచ్చినా రాకపోయినా.. రాజ్యసభలో తమకు పన్నెండు మంది సభ్యుల బలం ఉంటుందని దాన్ని చూసైనా %ూ% బీజేపీ ఫ్రెండ్లీగా



ఉంటుందని అనుకుంటున్నామని వైసీపీ నేతలనుకున్నారు. ఏపీలో పరిస్థితులపై బీజేపీ హైకమాండ్ కు స్పష్టమైన అవగాహన ఉందని చెబుతున్నారు. జగన్ రెడ్డి సహకరించిన దానికి ప్రతిఫలంగా తాము కూడా చాలా వరకూ సహకరించామని.. ప్రతీ నిర్వాకంలోనూ భాగం పంచుకోలేమన్నట్లుగా బీజేపీ నేతల తీరు ఉందని అంటున్నారు . జగన్ రెడ్డి ఎన్డీఏలో చేరడం వల్ల మైనస్సే కానీ.. ప్లస్ ఉండదని అంచనాకు వచ్చి ఆయన ప్రతిపాదనను పట్టించుకోవట్లేదని తెలుస్తోంది.



## బిజెపితో టిడిపి పొత్తుపై
# కొన్ని నియోజకవర్గాల్లో ఆందోళన..!!

ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 10:

బిజెపితో పొత్తును టీడీపీ శ్రేణులు వ్యతిరేకిస్తున్నాయా? ముస్లిం ఓటర్లు దూరమవుతారనే టెన్షన్ పట్టుకుందా? ముస్లిం ప్రాబల్యం ఉన్న నియోజకవర్గాలు ఏవి?ఎక్కడి నేతల్లో కలవరం నెలకొనిందో చూద్దాం. ఏపీలో రాజకీయం హీటెక్కింది. ఓవైపు ఎన్నికలు దగ్గరపడుతుంటే.. మరోవైపు పొత్తుల అంశం నేతల్లో టెన్షన్ పెడుతుంది. బీజీపీతో.. టీడీపీ పొత్తు అనగానే ఆపార్టీ సీమనేతల్లో కలవరం మొదలైంది. ఐదేళ్లు కష్టపడి సమీకరించుకున్న ముస్లిం ఓట్లు.. దూరమవుతాయోనన్న భయం సీమ టీడీపీలో నెలకొంది. ముఖ్యంగా ఉమ్మడి కడప జిల్లాలో మైనారిటీలు దాదాపు నాలుగు నియోజకవర్గాలలో కీరోల్ పోషిస్తారు. అందులో మొదటిగా కడప అసెంబ్లీ నియోజకవర్గం. ఇక్కడ దాదాపు 50 శాతం ఓట్లు మైనారిటీలవే. బీజేపీ, టీడీపీ, జనసేన కలిసి పోటీ చేస్తే కడప నియోజకవర్గంలోని 95వేలమంది ముస్లిం మైనారిటీల ఓట్లు వన్ సైడ్ ఓటింగ్ చేయడం పక్కాఅనే అభిప్రాయం స్థానికుల నుంచి వస్తుంది. ఇక రాయచోటి నియోజకవర్గంలో మైనారిటీలు ప్రధాన భూమిక పోషిస్తారు. దాదాపు 70 వేలమంది ముస్లిం మైనార్టీ ఓటర్లు ఉన్నారు. వీరూ కూడా అలయన్స్కు వ్యతిరేకంగా ఓటు వేస్తారనే టాక్ వినిపిస్తుంది. అటు ప్రొద్దుటూరు నియోజకవర్గంలోను దాదాపు 60 వేల ముస్లిం మైనార్టీ ఓట్లు ఉన్నాయి. ఆ మూడు పార్టీల మధ్య పొత్తులు కుదిరితే వన్ సైడ్?గా ఓట్ వేయనున్నారు. కమలాపురంలో ముస్లిం మైనారిటీలు దాదాపు 40 వేల ఓట్లు ఉన్నాయి. బీజేపీతో పొత్తు పెట్టుకున్న పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తారనే టాక్ వినిపిస్తుంది. బీజేపీతో టీడీపీ పొత్తును ఉమ్మడి కర్నూలు జిల్లా టీడీపీ నేతలు ఎవరు అంగీకరించడం లేదు. బీజేపీతో పొత్తును బహిరంగంగానే వ్యతిరేకిస్తున్నారు. బీజేపీతో పొత్తు పెట్టుకుంటే పోటీ చేయలేమని పార్టీ పెద్దలకు సూచించినట్లు వస్తున్నాయి. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని కర్నూలు, ఆదోని, నంద్యాల, బనగానపల్లె, శ్రీశైలం, నందికొట్కూరు, ఆళ్లగడ్డ అసెంబ్లీ నియోజకవర్గాలతో పాటు రెండు పార్లమెంటు స్థానాలపై తీవ్ర ప్రభావం చూపుతుందనేది టిడిపి నేతల భయం. ఇక అనంతపురం జిల్లాలో కూడా బీజేపీతో పొత్తును టీడీపీ శ్రేణులు వ్యతిరేకిస్తున్నారు. బీజేపీతో పొత్తు వల్ల ముస్లిం, మైనార్టీలు పార్టీకి దూరమవుతారంటూ ఆవేదన చెందున్నారు. ఎన్నికల టైం దగ్గర పడుతున్న వేళలో ఇలాంటి కొత్త చిక్కులేంటని చర్చించుకుంటున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో బీజేపీతో పొత్తు వల్ల టీడీపీపై ప్రభావం చూపే నియోజకవర్గాల విషయానికి వస్తే.. అనంతపురం, హిందూపురం, కదిరి, తాడిపత్రి, ధర్మవరం, గుంతకల్, పెనుకొండ తదితర నియోజకవర్గాలలో మెజారిటీ ఓటర్లు డిసైడెడ్ ఫ్యాక్టర్గా ఉన్నాయి. బీజేపీతో పొత్తు వల్ల ఈనియోజకవర్గాల్లో ముస్లింలు టీడీపీకి దూరమవుతారంటూ నేతలు ఆవేదన చెందుతున్నారు. అటు రాయలసీమ జిల్లాలోనే కాదు.. గుంటూరు, కృష్ణా, ప్రకాశం జిల్లాలోను ముస్లిం ఓటర్లు అధిక సంఖ్యలో ఉన్నారు. బీజేపీతో పొత్తు పెట్టుకుంటే టీడీపీ గెలిచే అవకాశాలు చాలా తక్కువ అని ఆయా నియోజకవర్గాలలో పోటీ చేసే అభ్యర్థులు భయపడుతున్నారు.

# బీసీలంతా ఒక్కటవుదాం తెలుగుదేశం పార్టీని గెలిపించుకుందాం.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 10:
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జయహో బీసీ కార్యక్రమం నంద్యాల పార్లమెంట్లోని ఏడు మంది టిడిపి ఇన్చార్జ్ లు, ఎంపీ అభ్యర్థులు జయహో బీసీ కార్యక్రమాలను విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ ఈరోజు నంద్యాలలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నంద్యాల జిల్లా బిసి సెల్ అధ్యక్షులు మల్లికార్జున ఆధ్వర్యంలో జయహో బీసీ,కృతజ్ఞత సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. నంద్యాల పార్లమెంటు లో జయహో బిసి సభలను రాష్ట్రంలో రెండవ స్థానం జోన్ 5 లో మొదటి స్థానం సాధించి దిగ్విజయం చేసిన నంద్యాల పార్లమెంట్ అన్ని కుల సంఘాల కన్వీనర్లకు రాష్ట్ర బీసీ సెల్ నాయకులకు నంద్యాల పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్ మరియు టీడీపీరాష్ట్ర కార్యదర్శిలు వై.నాగేశ్వర యాదవ్, ఏ వి ఆర్ ప్రసాద్ ఘనంగా సన్మానించారు. ఈ సమావేశములో నంద్యాల పార్లమెంట్ అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్ ,తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ వై.నాగేశ్వరరావు యాదవ్ ,టీడీపి రాష్ట్ర కార్యదర్శిలు ఏ వి ఆర్ ప్రసాద్, వలసల రామకృష్ణ,బీసీ సెల్ సభ్యులు రామాంజనేయులు,కోఆర్డినేటర్ తిరుపల్ బాబు ,భూషణ్, రాష్ట్ర అధికార ప్రతినిధి బి.గోవిందు నాయుడు,ప్రచార కార్యదర్శి భూషన్న,రామకృష్ణ ,శ్రీరాములు, అరుణ్ కుమార్ గారు,మహానంది, బిసి సెల్ అధ్యక్ష కార్యదర్శులు ఎర్రమల నాయుడు, రామయ్య ,సాధికార కన్వీనర్ వెంకటేష్ గారు,యాదవ సాధికార జిల్లా కన్వీనర్ గుర్రప్ప యాదవ్,కురువ సాధికార కన్వీనర్ శివప్రసాద్,మదాసి కురువ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటప్ప,మండల అధ్యక్షులు అరుణ్ కుమార్,ఉప్పర సాధికార జిల్లా కన్వీనర్ సురేష్ ,చంద్రుడు , సుబ్బారాయుడు, తెలుగుదేశం పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.
ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ
నంద్యాల పార్లమెంట్లోని ఏడు మంది టిడిపి ఇన్చార్జ్, ఎంపీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది.వైయస్ జగన్ చేస్తున్న దుర్మార్గాలను అక్రమాలను ప్రజలకు వివరించాలి. ప్రస్తుత వైసిపి ప్రభుత్వం ఏర్పడ్డాక బీసీలపై ఆర్థిక సామాజిక భౌతిక దాడులు ఎక్కువయ్యాయి. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లలో 34 శాతం ఉన్న రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించి బీసీలకు దక్కవలసిన అనేక న్యాయమైన పదవులను బీసీలకు దూరం చేయడం జరిగినది. బీసీ భవనాలను కేవలం మొండి గోడలకే పరిమితం చేసింది ఈ వైసీపీ ప్రభుత్వం. బీసీ విద్యార్థులకు విదేశీ విద్యను దూరం చేసింది ఈ వైసీపీ ప్రభుత్వం. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు గారు ప్రజాక్షేమం కొరకై సూపర్ సిక్స్ పథకాలను ప్రవేశపెట్టడం జరిగినది దాంట్లో ప్రత్యేకించి బీసీ రక్షణ చట్టం, యువతకు నిరుద్యోగ భృతి,మహిళలకు గ్యాస్ సిలిండర్లు,ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి ఇంటికి మంచి నీటి సదుపాయం,పూర్ టు రిచ్,అన్నదాత పథకం ద్వారా రైతులను ఆదుకోవడం లాంటి పథకాలను తెలుగుదేశం పార్టీ ప్రవేశ పెట్టింది కనుక మనమందరం ఒక్కటై తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాలి తెలుగుదేశం పార్టీ తరఫున అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలి.నారా చంద్రబాబునాయుడు గారిని ముఖ్యమంత్రిని చేసుకోవాలి.

# జనసేన కోసం మేము సిద్ధమే అంటున్న జనసైనికులు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 10:
జిల్లా కేంద్ర పరిధిలో జనసేన కోసం మెగా సైన్యం కార్యక్రమాన్ని శోభా లాడ్జి సర్కిల్ నుంచి మూలమట్టం వరకు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించిన జన సైనికులు మరియు యువత. ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున టిడిపి ముఖ్య నాయకులు, జనసైనికులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఫరూక్ మాట్లాడుతూ యువత ఓటు హక్కును వినియోగించుకొని టిడిపి జనసేన కూటమిని గెలిపించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు మల్ల రాజశేఖర్ మాట్లాడుతూ చంద్రబాబును అరెస్టు చేసినప్పుడు, పవన్ కళ్యాణ్ టిడిపి పార్టీని తన భుజాలపై మోసి, పూర్తి మద్దతు ఇచ్చారని గుర్తు చేశారు. ఏవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ నేను ప్రజారాజ్యంలో ఉన్నప్పుడు 30 వేల మెజార్టీ ఇచ్చారని, ఇప్పుడు ఫరూక్ కు 40 వేల కన్నా ఎక్కువ మెజార్టీ ఇవ్వాలని కోరారు. సినీ నటుడు పృథ్వీరాజ్ మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీ గుంటల నక్కల పార్టీ అని, జనసేన పార్టీకి మొట్టమొదటిసారిగా నంద్యాల జిల్లా నుంచి ప్రచారం చేయడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి జనసైనికులు, మెగా ఫ్యాన్స్, తెలుగుదేశం ముఖ్య నాయకులు, మాజీ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, పృథ్వీరాజ్, టిడిపి జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, టిడిపి జిల్లా కార్యదర్శి ఫిరోజ్, ఏవి సుబ్బారెడ్డి, డాక్టర్ బాబన్, తదితరులు పాల్గొన్నారు.





# నవ సమాజ నిర్మాణ కోసం పిలుపు ఇచ్చిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి తాతిరెడ్డి తులసి రెడ్డి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 10:
నవ సమాజ నిర్మాణం కోసం ఓ యువత మేలుకో నాన్న తెలుసుకోఅమ్మ మలుచుకో. భావితరాలకు ఉత్తమ భవిష్యత్తును నిర్మిద్దాం.. రండి. కదలి రండి.. మెరుగైన సమాజం కోసం సైకిల్ ఎక్కుదాం.సానుకూల మార్పు తీసుకురావడానికి లక్ష్యంగా సైకిల్ కు ఓటేద్దాం. గొంతు లేని వారి కోసం గొంతును పెంచడానికి తెలుగుదేశం పిలుస్తుంది! రా!! కదలిరా! సైకిల్ ఎక్కుదాం వేధింపులు బెదిరింపులు తగ్గాలంటే నారా చంద్రబాబునాయుడు రావాలి. సామాజిక భద్రత సమాజంలో ఉండాలంటే తెలుగుదేశం రావాలి. నాలుగున్నర సంవత్సరాల వైసిపి పాలన నాటకం ముగించాలి. ఓటరు మహానుభావులకు సంస్కారం ఉంది కాబట్టి ఆవేశంతో కాదు కసితీరా ఓటుతో కొట్టు. విక్రమార్కుడిలా ఓటు వేయి.. అక్రమార్కుల తాట తీయ్యి. 2024 లో జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో దోపిడీదారుల కోటలను కూల్చుదాం.





# ఎన్టీఆర్ కోసం విజయశాంతి ఆసక్తికర పోస్ట్!!



ఆంధ్ర ప్రగతి హైదరాబాద్ ఫిబ్రవరి 10:
కేంద్ర ప్రభుత్వం దేశ అత్యున్నత పురస్కారం భారత రత్న మాజీ ప్రధాన మంత్రి, దివంగత పీవీ నరసింహారావు సహా మాజీ ప్రధాన మంత్రి చౌదరి చరణ్ సింగ్ కు, హరిత విప్లవ పితామహుడు స్వామినాథన్ కు ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు దేశ అత్యున్నత పురస్కారం భారతరత్న ప్రకటించడంపై సినీనటి, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు విజయశాంతి స్పందించారు.
తెలుగుజాతి గౌరవానికి ప్రతీకగా నిలిచిన పీవీ నరసింహారావు గారికి ఇలాంటి గౌరవం దక్కిన చాలా సంతోషంగా ఉందని ఆమె తెలిపారు. ఇదే సమయంలో విజయశాంతి ఆసక్తికర డిమాండ్ ను చేశారు. భారతరత్న వంటి అత్యున్నత అవార్డుల విషయంలో రాజకీయాల ప్రమేయం ఉండకపోవచ్చు కానీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రిగా పనిచేసిన ఎన్టీఆర్ కు కూడా భారతరత్న ప్రకటించి ఉంటే బాగుండేదని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు.పీవీ నరసింహా రావుని వరించిన పురస్కారం మన ఆత్మగౌరవ విజయకేతనమైన పద్మశ్రీ ఎన్టీఆర్ కి కూడా ప్రకటించి ఉంటే తెలుగు ప్రజానీకం యావత్తు మరింత పులకించిపోయేదన్నది తిరుగులేని వాస్తవం అంటూ విజయశాంతి పేర్కొన్నారు. ఈ అంశాన్ని జాతీయస్థాయికి తీసుకువెళ్ళగలిగే అవకాశం ఈ రోజున నిండుగా, మెండుగా కనబడుతోందని విజయశాంతి అభిప్రాయం వ్యక్తం చేశారు.
ఈ బాధ్యతను భుజాలకెత్తుకుని, అందరి సంకల్పాన్ని సిద్ధింపజేసే ప్రయత్నం తప్పక జరిగి తీరగలదని త్రికరణశుద్ధిగా నమ్ముతున్నానని విజయశాంతి పేర్కొన్నారు. అందుకు అందరూ కలిసి రావాలన్నారు. అన్ని రాజకీయ పార్టీలూ ఈ అంశాన్ని బలపరుస్తారని కూడా నేను నమ్మడం అతిశయోక్తి కాదన్నది నా నిశ్చితాభిప్రాయం అంటూ విజయశాంతి పేర్కొన్నారు. భారత రత్న వంటి అత్యున్నత గౌరవ పురస్కారం నందమూరి తారకరామారావు కి దక్కితే బాగుంటుందని ఈ మేరకు కేంద్రం ముందు తన డిమాండ్ ను ఉంచారు. ఈ డిమాండ్ గతంలో కూడా వినిపించింది. అంతేకాదు గతంలో తాను ఎన్టీఆర్ చేతుల మీదుగా నంది అవార్డును తీసుకున్న ఫోటోలు తన పోస్టుకు జత చేశారు విజయశాంతి.

# అంగన్వాడీల ఉద్యమం పోరాటాలకు స్ఫూర్తి

కనిగిరి ఫిబ్రవరి 10
సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీలు నిరాటంకంగా కొనసాగించిన ఉద్యమం పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిందని యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు మీగడ వెంకటేశ్వర రెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పిసీ కేశవరావు , అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు కల్పన లు తెలియజేశారు. స్థానిక సుందరయ్య భవనంలో కుమారి అధ్యక్షతన అంగన్వాడి ల జిల్లా స్థాయి శిక్షణ తరగతులు జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం మొండిగా వ్యవహరించిన ఉద్యమాన్ని నీరుగారిచేలా వ్యవహరించిన పట్టించుకోకుండా పోరాట పటిమను చాటి ప్రభుత్వం దిగివచ్చేలా పోరాడారన్నారు. సమస్యలు ఏవైనా పోరాటాల ద్వారానే సాధించుకోవచ్చని నిరూపించారన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రాయళ్ల మాలకొండయ్య, మహాలక్ష్మి, రాధా, సీత ,రజిని, రామ సుబ్బులు ,ఎల్లమ్మ, మహిళా సంఘం నాయకులు ప్రసన్న, బషీరా తదితరులు పాల్గొన్నారు.

# కొండవీటి వెంకటేశ్వరావుకు నివాళులర్పించిన కన్నా లక్ష్మీనారాయణ

సత్తనపల్లి
సత్తెనపల్లి పట్టణం 11వ వార్డు నందు కొండవీటి వెంకటేశ్వరరావు దశదినకర్మకు హాజరయ్యి వారికి నివాళులర్పించిన మాజీ మంత్రివర్యులు సత్తెనపల్లి నియోజకవర్గ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ మరియుఈ కార్యక్రమం లో నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు జానుబాబు కొండలు . వెంకట్రావు. తెలుగుదేశం పార్టీ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# అసమర్ధ ముఖ్యమంత్రిని సాగనంపుదాం

సత్తెనపల్లి
పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిదులు..... సత్తెనపల్లి పట్టణంలోని ప్రజా వేదికలో తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధికార ప్రతినిధులు కంబాల వెంకటేశ్వరరావు. ఆళ్ల సాంబయ్య. పి వెంకట కోటయ్య. డి శ్రీనివాసరావు లు పత్రిక ప్రతినిధి తో మాట్లాడుతూ . ముఖ్యమంత్రిగా అత్యంత అవినీతికి, పక్షపాతానికి వొడికట్టి,ప్రతిపక్షాలపై విషం చిమ్ముతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాజదాని లేకుండా చేసి మరొకసారి ప్రజలముందుకు వస్తున్న ఈ అసమర్ధున్ని సాగనంపుదాం.రాజకీయ బదిలీలు ఈ అసమర్ధతకు పరాకాష్ట.రాష్ట్ర జలవనురుల మంత్రి తీవ్ర వ్యతిరేకతను మూటగట్టుకొని,ప్రజలచేత తిరస్కారానికి గురై రైతుల సాగునీటి అవసరాలను ఏ మాత్రం పట్టించుకోని అంబటి రాంబాబు. అనిల్ కుమార్ యాదవ్ లను పల్నాడు ప్రజలపై రుద్దాలను కోవటం భ్రమ.పల్నాడు జిల్లా ప్రజలు 2024 ఎన్నికల్లో వై.కా.పా అసమర్ధ ప్రభుత్వాన్ని సాగనంపటానికి సిద్దంగా ఉన్నారని తెలియజేయటమైనది. ఈ సమావేశంలో అధికార ప్రతినిదులు ఆళ్ళ సాంబయ్య,పూజల వెంకట కోటయ్య,కంబాల వెంకటేశ్వరరావు,దివ్వెల శ్రీనివాసరావు లు పాల్గొన్నారు.

# జగనన్న ప్రభుత్వాన్ని మహిళలందరూ ఆదరించండి -దద్దాల

**ఆసరా కార్యక్రమానికి ఘనస్వాగతం పలికిన మహిళాతల్లులకు శిరసు వంచి పాదాభివందనం- ఇంచార్జి దద్దాల**

**అందరికీ అండగా నిలిచిన ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా నిలవండి- ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్**





కనిగిరి ఫిబ్రవరి 10
వైయస్సార్ ఆసరా సంబరాల్లో భాగంగా కనిగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఆసరా కార్యక్రమంలో కనిగిరి వైసీపీ ఇన్చార్జ్ డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ కు కనిగిరి మండలం పట్టణం పొదుపు సంఘాల మహిళలు ఘన స్వాగతం పలికారు అనంతరం ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో వైసీపీ నాయకులు మాట్లాడుతూ పాదయాత్రలో ఇచ్చిన హామీలను నిలబెడుతూ పేద మహిళలందరికీ రుణమాఫీ కోసం సంకల్పించిన ఆసరా ద్వారా నేరుగా వారి ఖాతాలో డబ్బులు జమ చేస్తూ వారికి చేయూతనందిస్తున్న జగనన్నకు మహిళలందరూ అండగా నిలవాలని అన్నారు అనంతరం ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ ప్రజా సంకల్ప యాత్రలో పేద ప్రజల బాధను నేరుగా చూసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నవరత్నాలు ద్వారా ప్రజలందరికీ నేరుగా వారి ఖాతాలోనే డబ్బులు జమ చేస్తూ అవినీతికి ఎక్కడా తావు లేకుండా మంచి పరిపాలన అందిస్తున్నారని అన్నారు ఇచ్చిన మాట ప్రకారం పొదుపు సంఘాల మహిళలకు సుమారు 25వేల కోట్ల పైచిలుకు బకాయిలను నాలుగు విడతలుగా రద్దు చేస్తానని ఇచ్చిన హామీని నిలబెడుతూ నేడు నాలుగో విడత డబ్బు జామ చేయడం జరిగిందని అన్నారు ఇందులో భాగంగానే కనిగిరి మండలం మరియు పట్టణానికి ఇంచు మించు పదమూడు కోట్ల రూపాయలు మీ ఖాతాలో రాష్ట్ర ముఖ్యమంత్రి బటన్ నొక్కి జమ చేస్తున్నారని అన్నారు మహిళలందరూ జగనన్నకు తిరిగి బహుమతి గా ఇవ్వాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో సభ అధ్యక్షులు మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ జడ్పిటిసిల సంఘం జిల్లా అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి కనిగిరి జడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి పీడీసీసీ బ్యాంకు చైర్మన్ వై ఎం ప్రసాద్ రెడ్డి ఎంపీపీ దంతులూరు ప్రకాశం మున్సిపల్ 20వార్డుల కౌన్సిలర్లు సర్పంచులు ఎంపీటీసీలు ఎస్సీ సెల్ నాయకులు కటికల వెంకటరత్నం మాజీ ఎంపీటీసీ వీరం రెడ్డి బ్రహ్మారెడ్డి వైసీపీ నాయకులు గోపాల్ రెడ్డి శ్రీహరి రెడ్డి సిద్ధారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల సన్నద్ధతకు ప్రణాళికలు సిద్ధం చేశాం.

**-రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనాకు వివరించిన జిల్లా కలెక్టర్ డా కె.శ్రీనివాసులు.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఫిబ్రవరి 10:
రానున్న సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు పటిష్ట ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా కె.శ్రీనివాసులు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనాకు నివేదించారు.శనివారం ఎలక్షన్ కమిషన్ కార్యాలయం నుండి రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ఎ న్నికల నిర్వహణ సంసిద్ధతపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హల్ నుండి జిల్లా కలెక్టర్ డా కె.శ్రీనివాసులుతో పాటు డిఆర్ఓ ఎ.పద్మజ, అన్ని నియోజకవర్గాల ఈఆర్ఓలు, కలెక్టరేట్ ఎన్నికల విభాగపు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా కె.శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల సమర్థవంత నిర్వహణకు పటిష్ట ప్రణాళికలు రూపొందించి ఆ మేరకు చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషన్ కు నివేదించారు. ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బందికి మొదటి దఫా శిక్షణను ఇవ్వడం జరిగిందన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ కి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. పోలింగ్ కేంద్రాలన్నింటిలో విద్యుత్, టాయిలెట్లు, మంచినీటి వసతి తదితర మౌళిక సదుపాయాలు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వివరించారు. భద్రతా ఏర్పాట్లకు సంబంధించి జిల్లా ఎస్పీతో సమన్వయం చేసుకుని కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తామని కలెక్టర్ తెలిపారు.అంతకుముందు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ త్వరలో సాధారణ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనున్న నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలని అన్ని జిల్లాల కలెక్టర్లను సూచించారు. ఎన్నికల నిర్వహణకు ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలు, భద్రతా ఏర్పాట్లు, పోలింగ్ కేంద్రాలలో కనీస ప్రాథమిక సౌకర్యాలు, ఫోటో ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, రవాణా తదితర సౌకర్యాలు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్లను సూచించారు.
వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ డా కె.శ్రీనివాసులు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న




క్లైయిమ్ లన్నీ వెంటనే క్లియర్ చేయాలని ఈఆర్ఓలను ఆదేశించారు. వీడియో సర్వే లైన్, స్టాటికల్ సర్వే లైన్, ఎంసిసి తదితర టీం లన్ని బుధవారం లోగా పూర్తి చేయాలని డిఆర్ఓ ను కలెక్టర్ ఆదేశించారు. ఓటర్ల జాబితాలో పేర్లు తొలగింపుకు సంబంధించిన నివేదిక ప్రతిపాదనలు కలెక్టరేట్ కు పంపి ఆమోదం పొందిన తర్వాతనే జాబితాలో తొలగించాలని ఈఆర్వో, ఏఈఆర్ఓ లను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో నంద్యాల, ఆత్మకూరు, డోన్ ఆర్డీవోలు నియోజకవర్గాల ఈఆర్వోలు, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అల్లాడి వీరభద్రుడు అలియాస్ బద్రను బీజేపీ పార్టీనుంచి తొలగింపు.

- భద్ర పై ఎస్పీకి ఫిర్యాదు చేసిన నంద్యాల అసెంబ్లీ బిజెపి కన్వీనర్ అభిరుచి మధు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 10:
నంద్యాల పట్టణంలో అల్లాడి వీరభద్రుడు అలియాస్ బిజెపి భద్ర అసభ్యకరమైన పోస్టులు పెట్టడంతో బిజెపి పార్టీ తొలగించామని నంద్యాల ప్రధాన కార్యదర్శి మండ్ల గంగాధర్,నంద్యాల బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు తెలిపారు.బిజెపి బద్రకు బిజెపి పార్టీ కి ఎలాంటి సంబంధం లేదని జిల్లా ఎస్పీ కి పిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కొద్ది నెలలుగా బద్రా అనే వ్యక్తి రాజకీయ నాయకులు,న్యాయవాదులు,పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ,అసభ్యకరమైన పోస్టులు పెడుతూ పార్టీని డ్యామేజ్ చేస్తున్నాడని అన్నారు.ఇలాంటి పోస్టులు చేస్తున్న బద్రాకు మా భారతీయ జనతా పార్టీ కి ఎలాంటి సంభందం లేదని ఎస్పీకి ఫిర్యాదు చేశామని అన్నారు.ప్రజలు,కార్యకర్తలు గమనించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కసెట్టి చంద్రశేఖర్, బాలన్న తదితరులు పాల్గొన్నారు

# ఆదర్శ గ్రామ రైతన్నలు ఆలోచించండి.

**-రైతుల సమస్యలు పట్టించుకునే ప్రభుత్వం బిజెపి. -8 మంది మాజీ సైనికులకు సన్మానం.**





ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 10:
దేశంలోనే ఆదర్శ గ్రామంగా గా పేరొందిన రైతన్నలు అభివృద్ధి చేసే వారు ఎవరో ఆలోచించాలని నంద్యాల బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మదు పేర్కొన్నారు. బిజెపి అధిష్టానం ఆదేశాల మేరకు పల్లెకు పోదాం అనే కార్యక్రమం పాండురంగాపురం గ్రామంలో నిర్వహించారు.ముందుగా దేవాలయంలో పూజలు నిర్వహించారు.గ్రామం లో తిరిగి ఆదర్శ గ్రామానికి నిదర్శనంగా నిలుస్తుంది అన్నారు.దేశ రక్షణకోసం పని చేసిన 8 మంది మాజీ సైనికులకు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలలో మాట్లాడుతూ దూర ప్రాంతాలనుంచి వచ్చి ఇక్కడ స్థిరపడి కలిసికట్టుగా గ్రామ అభివృద్ధితో పాటు మంచి పంటలు పండించి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు.దేశవ్యాప్తంగా పాండు రంగాపురం గ్రామానికి,గ్రామ రైతులకు మంచి పేరుతో పాటు ఇక్కడి ప్రజలకు గుర్తింపు తెచ్చారని అన్నారు.ఫ్రీడమ్ ఫైటర్ యార్రబోలు సుబ్బారెడ్డి లాంటి ఎందరో స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహానుభావులను చూశామని అన్నారు.వ్యవసాయంలో మెళుకువలు పస్తి మంచి పంటలు పండించారు అన్నారు.దేశంలో రైతులు,దేశ రక్షణ,పేద ప్రజల కోసం నిరంతరం పలు పథకాలు కేటాయిస్తున్న ప్రభుత్వం బిజెపి ప్రభుత్వమని గుర్తుచేశారు. బిజెపి పార్టీ నీ గెలిపించుకునే దేశం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయని అన్నారు.ప్రపంచదేశాలు అన్ని భారత్ లా అభివృద్ధి చెందాలని చూస్తున్నాయని అన్నారు.500 ఏళ్లు ఎదురుచూస్తున్న అయోధ్యలో



రామజన్మ మందిరం ఏర్పాటు చేసిన ఘనత బిజెపి కి దక్కుతుందని అన్నారు.ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు.అనంతరం గ్రామ పెద్దలు మాట్లాడుతూ..సర్పంచ్ మాట్లాడుతూ అయోధ్యలో రామాలయం నిర్మించిన మోది కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మేడా మురళీధర్,గురుబ్రహ్మ,రామకృష్ణారెడ్డి,స్వాతి,గంగాధర్,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ గా బాద్యతలు స్వీకరించిన కె.ప్రవీణ్ కుమార్.

**-నంద్యాల జిల్లా ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసిన అడిషనల్ ఎస్పీ అడ్మిన్.... కె.ప్రవీణ్ కుమార్.**






ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 10:
సాదారణ బదిలీలలో భాగంగా కడప జిల్లా లో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరోలో జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తు నంద్యాల జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ గా కె.ప్రవీణ్ కుమార్ బదిలీకావడం జరిగింది.నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయం వద్దకు అడిషనల్ ఎస్పీ రాగానే ఆర్మ్డ్ రిజర్వు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు.
అనంతరం నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో తన ఛాంబర్ నందు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ గా బాధ్యతలు స్వీకరించారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి తన ఛాంబర్ నందు పుష్పగుచ్చంతో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.అనంతరం అడ్మిన్ని స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి సంతోష్ , స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అదికారులు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు , రిజర్వ్ సబ్- ఇన్స్పెక్టర్ లు, ఓఎస్డి సిబ్బంది, అడిషనల్ ఎస్పీ సీసీ రాఘవేంద్ర మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

# జొన్నల కొనుగోళ్లలో దళారుల ఇష్టారాజ్యం.

**-నష్టపోతున్న జొన్న రైతులు**

ఆంధ్ర ప్రగతి దొర్నిపాడు ఫిబ్రవరి 10:
ప్రభుత్వము రైతులు నష్టపోకుండా ఉండేందుకు వారు పండించిన జొన్న పంటను 3180 ల మద్దతులతో కొనుగోలు చేస్తుంది కానీ నాణ్యతగ లేవని కేవలం 10 నుండి15మంది రైతుల జొన్నలుమాత్రమే నాణ్యతగా ఉన్నాయని ప్రభుత్వంకొనుగోలు చేయడంతో సుమారు 80 మంది రైతులు నష్టపోతున్నారు. ఇదే అదనుగా దళారులు భావించిఇస్టా రాజ్యంగా వ్యవహరిస్తూ కేవలం క్వింటా ప్రభుత్వ మద్దతు ధర 3180 కు కొనుగోలు చేస్తే వీరు2500 నుండి 2600 లోపు మాత్రమే కొనుగోలు చేయడంతో పాటు తరుగు కింద రెండు నుండి మూడు కేజీలు తీసుకుంటూ కొనుగోలు చేయడంతో జొన్న పంట రైతులు నష్టపోతున్నారు. దొర్నిపాడు మండలంలో సుమారు 6500 ఎకరాల్లో



మహేంద్ర జొన్న పంట సాగు చేస్తేవర్షా బావ పరిస్థితుల వల్ల ఎగరానికి 10 నుండి 15 బస్తాలు దిగుబడి వచ్చింది ఇందులో ప్రభుత్వం కేవలం 10 ఎకరాల్లో పండించిన పంటను కూడా కొనుగోలు చేయలేదు అంటున్నారు. రైతులు జొన్నలు నాణ్యతగా ఉన్న వ్యాపారస్తులు కొత్తవారిని గ్రామాల్లోనికి రాకుండా చేయడంతో పాటు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ కొనుగోలు చేయిస్తున్నారు. సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. నిరైతుల ఆరోపణ ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల కష్టనష్టాలను గుర్తించి జొన్న పంట కొనుగోలు చేయాలని రైతులు కోరుచున్నారు.

# అంగన్వాడీలకి ఇచ్చిన హామీలను జీవో రూపంలో ఇవ్వాలి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 10:
42 రోజుల సమ్మె సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకి ఇచ్చిన హామీలను జీవో రూపంలో విడుదల చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. నాగరాజు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ఎన్జీవోస్ కాలనీలోని నేషనల్ పీజీ కాలేజీ ఆడిటోరియంలో ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా అంగన్వాడి యూనియన్ నాయకురాల రాజకీయ సైదాంతిక శిక్షణ తరగతులు సిఐటియు జిల్లా జిల్లా అధ్యక్షులు ఏసురత్నం అధ్యక్షతన ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు టి రమేష్ కుమారులు హాజరై మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీస వేతనం 26 వేల ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలని సీనియార్టీ అర్హత కలిగినటువంటి టీచర్లకు సూపర్వైజర్లుగా ప్రమోషన్ ఇవ్వాలని, హెల్పర్ల ప్రమోషన్ ప్రభుత్వ నిబంధనలు పాటించాలని,రాజకీయ జోక్యం అరికట్టాలని వేతనంతో కూడిన మెడికల్ లీవులు ఇవ్వాలని, వైయస్సార్ సంపూర్ణ కోసం మెనూ చార్జీలు పెంచి గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని, పెండింగ్లో ఉన్న ఇంటి అద్దెలు ఇతర బకాయిలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వం ఇచ్చిన హామీలను జీవో రూపంలో అమలు చేయకుంటే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తోటమందులు కె ఎం డి.గౌస్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శులు వి.బాల వెంకట్, డి.లక్ష్మణ్, ఏపీ శివరాం, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శోభారాణి, నిర్మలమ్మ లు మాట్లాడారు. ఈ సమావేశంలో ఏపీ అంగన్వాడి వర్కర్స్ యూనియన్ సీనియర్ జిల్లా నాయకురాలు వెంకటలక్ష్మి, హరిత, సునీత,రమణమ్మ, నాగమణి, లక్ష్మీ సుధా లతోపాటు 300 మంది అంగన్వాడీ యూనియన్ నాయకురాలు పాల్గొన్నారు.

# మహానందీశ్వరుని సేవలో ప్రముఖులు పూజలు.






ఆంధ్ర ప్రగతి మహానంది, ఫిబ్రవరి 10:
మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి వారిని ఆళ్లగడ్డ కోర్టు జడ్జి మురళీకృష్ణ దంపతులు, కర్నూలు ఏపీ ట్రాన్స్కో ఎస్సీ కృష్ణకుమార్ కుటుంబ సమేతంగా,ప్రముఖ సినీ నటుడు పృథ్వీరాజ్ శనివారం పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ మర్యాదలతో ఆలయ అధికారులు స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్లకు అభిషేకం, కుంకుమార్చన తదితర పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి, తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మహానంది విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి, ఆలయ అధికారులు, వేద పండితులు, అర్చకులు పాల్గొన్నారు.

# వైయస్సార్ నగర్‌లో ఊపందుకున్న నాలుగో రోజు టీడీపీ ప్రచారం.

**-బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమాన్ని నిర్వహించిన,38 వార్డ్ ఇంచార్జ్ తాటికొండ బుగ్గ రాముడు, తాటికొండ మహేష్.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 10:
తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు నంద్యాల తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ఎన్ఎండి ఫరుక్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఫిరోజ్, సూచనల మేరకు 38 వార్డు వైయస్సార్ నగర్ లో "బాబు షూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమాన్ని 4 వా రోజు డోర్ టు డోర్ క్యాంపెన్ నిర్వహించారు అనంతరం వార్డు ఇంచార్జ్ తాటికొండ బుగ్గ రాముడు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ఒక్క ఛాన్స్ తో ఆంధ్రరాష్ట్ర ప్రజలు భవిష్యత్తును పాతాళంలోకి పడేసిందని..అయితే అదే ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలిపేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని నంద్యాల పట్టణంలోని 38వ వార్డు లో డోర్ టు డోర్ క్యాంపెన్,నిర్వహిస్తుంటే వైయస్ నగర్ లోని ప్రజలు బాధలు వింటుంటే రాష్ట్రంలో కొనసాగుతున్న వైకాపా నియంత పాలనతో రాష్ట్ర ప్రజల బెంబేలెత్తిపోతున్నారని దుయ్యబట్టారు.కరెంట్ చార్జీలు ఎప్పుడు నచ్చితే అప్పుడు పెంచుకుంటూ పోతున్నారని పెంచారని, ప్రస్తుతం కరెంట్ బిల్లు ముట్టుకుంటే షాక్ కొట్టే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. పండగలకు ప్రభుత్వ ప్రోత్సాహం అందించడం లేదని,సామాన్య ప్రజలు పండగలు చేసుకోలేకపోతున్నారని తెలిపారు.గత టీడీపీ ప్రభుత్వం హిందువులు, క్రైస్తవులు కు సంక్రాంతి, క్రిస్మస్ కిట్లు..ముస్లింలకు రంజాన్ తోఫా అందించి ప్రోత్సాహం అందించేదని గుర్తుచేశారు.ఈ ఏడాది రైతులు బ్యాంకు ఖాతాల్లో ప్రభుత్వం ధాన్యం డబ్బులు వేయకపోవడంతో సంక్రాంతి పండుగను జరుపుకోలేకపోయారని, పంట కాలువుల్లో నీరుకు బదులు రైతులు కన్నీళ్లు పారుతున్నాయని చెప్పారు. జే బ్రాండ్లతో నకిలీ మద్యం తయారు చేసి ప్రజల ప్రాణాలతో ఆటలాడుతున్నారని, నిత్యవసర సరుకులు ధరలను నిత్యం పెంచి రాష్ట్ర ప్రజలను బాదడమే కాకుండా,








అన్నింటిపై పనులు భారం మోపి చివరకు చెత్త పై పన్నువేసారని దుయ్యబట్టారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు లేక, ప్రజలకు ఉపాధి లేక రాష్ట్ర ప్రజలు ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లే పరిస్థితి తీసుకువచ్చారని ఆరోపించారు. ప్రజల ఆశీర్వాదంతో టీడీపీ, జనసేన ఉమ్మడి ప్రభుత్వం త్వరలోనే ఏర్పడుతుందని , అప్పుడు రాష్ట్ర ప్రజలకు మంచి రోజులు వస్తాయని అన్నారు.





# సున్నిపెంట గ్రామంలో అధికార వైసిపికి షాక్..

**-టిడిపిలో చేరిన యువత.**

ఆంధ్ర ప్రగతి సున్నిపెంట ఫిబ్రవరి 10:
సున్నిపెంట గ్రామంలో అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి యువత షాక్ ఇచ్చారు. సీనియర్ నాయకుడు జంకే రామసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో వీరన్న, మల్లికార్జున, ఏసు, మధు, బాలకృష్ణ, మున్నా, ఖాదర్ బాషా, వెంకటేశ్వర రెడ్డి లతో పాటు 20 యువత కుటుంబాలుశ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి మాజీ ఎమ్మెల్యే బుడ్డా టిడిపి కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

# నందమూరి లక్ష్మీపార్వతికి అభినందనలు.



ఆంధ్ర ప్రగతి గుంటూరు, జనవరి 10:
ఆధునిక తెలుగు సాహిత్యంలో ప్రజాహితం.. జీవిత చరిత్రలు సమగ్ర పరిశీలన' అంశంపై పూర్వ అధ్యాపకురాలు మరియు ప్రస్తుత తెలుగు అకాడమీ చైర్ పర్సన్ శ్రీమతి నందమూరి లక్ష్మీపార్వతి ఇటీవల ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ డిగ్రీని పొందడం జరిగింది. ఈ సందర్భంగా శనివారం ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గుంటూరు పెన్షనర్స్ అసోసియేషన్ ఆడిటోరియంలో "జీవిత సాఫల్య పురస్కారం అవార్డు" ఇచ్చి ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీమతి లక్ష్మీ పార్వతి నీ సీనియర్ పాత్రికేయులు నిమ్మ రాజు చలపతిరావు మరియు పబ్బరాజు నాగేశ్వరావు, కె.వి.ఆర్.కె శర్మ , అభినందించడం జరిగింది.

# 6కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి.






ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ ఫిబ్రవరి 10:
నంద్యాల నియోజకవర్గం నంద్యాల మండల పరిదిలోని కానాల, పాండురంగాపురం, మిట్నాల, శివరామాపురం గ్రామాల్లో 6కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను శనివారం ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి ఘనంగా ప్రారంభించారు. 2కోట్ల30లక్షలతో కానాల గ్రామం నుండి పాండురంగాపురం గ్రామం వెళ్లే దారిలో నూతన బ్రిడ్జి, 1కోటి25లక్షలతో మిట్నాల గ్రామం నుండి శివరాంపురం గ్రామం వరకు నిర్మించిన రోడ్డు, 2కోట్ల26 లక్షలతో మిట్నాల గ్రామంలో నిర్మించిన ఏపీ మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ ఫెడ్ చైర్మన్ పీపీ నాగిరెడ్డి, వైఎస్సార్సీపీ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ పీపీ మధుసూధన్రెడ్డి, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ డా.శశికళారెడ్డి, ఎంపీపీ శెట్టి ప్రభాకర్, వైస్ ఎంపీపీ జనార్ధన్రెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ మహేశ్వరరెడ్డి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ విజయశేఖర్రెడ్డి, వైసీపీ నాయకులు జగదీశ్వరరెడ్డి, తిరుపాల్రెడ్డి, పున్నారెడ్డి, ఉమామహేశ్వరరెడ్డి, సర్పంచ్లు, ఎంపీటీసీలు, గ్రామ వైసీపీ నాయకులు, డీఈఓ సుధాకర్రెడ్డి, ఎంఈఓ బ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ...నంద్యాల మండలంలో గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి కనీవినీ ఎరుగని రీతిలో చేపట్టామన్నారు. మండల పరిదిలో ఒకే రోజు 6కోట్ల రూపాయల అభివృద్ధి పనులను ప్రారంభించడం ఎంతో గర్వంగాను సంతోషంగా ఉందన్నారు.సిఎం జగన్మోహన్రెడ్డి పాలనలో గ్రామాభ్యుధయానికి పెద్ద పీట వేశారని, సంక్షేమంతోపాటుగా అభివృద్ధి చేపడుతున్నామన్నారు. మంచి చేసిన ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని, రానున్న ఎన్నికలల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. జగనన్న ప్రజల సంక్షేమం కోసం 124 సార్లు బటన్ నొక్కాడని, సీఎం చేసిన మంచి పనిని గుర్తు చేసుకొని 2024 ఎన్నికల్లో రెండు సార్లు బటన్ నొక్కాలని జగనన్న ఇచ్చిన పిలుపును మరోసారి గుర్తు చేశారు. ఎన్నికల రణరంగానికి సిద్ధంగా ఉండాలని, గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్యం సాధించిన వైసీపీకి పట్టం కట్టాలన్నారు. టీడీపీ నాయకుల కల్లబొల్లి మాటలను నమ్మవద్దని, అతస్యప్రచారాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. భవిషత్తులో మరింత అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# నంద్యాల జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన నంద్యాల సీసీ ఎస్ ఇన్స్పెక్టర్ల పి.సురేష్ కుమార్ .



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 10
:సాధారణ బదిలీలో భాగంగా అన్నమయ్య జిల్లా వాయలపాడు ఇన్స్పెక్టర్ గా పనిచేస్తు నంద్యాల జిల్లాకు బదిలీ అయిన పి.సురేష్ కుమార్ నంద్యాల జిల్లా సీసీ ఎస్ ఇన్స్పెక్టర్ గా పదవి బాద్యతలు స్వీకరించిన అనంతరం నేడు నంద్యాల జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి ని జిల్లా పోలీస్ కార్యాలయం నందు పుష్పగుచ్ఛంతో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

# వి ఏ ఓ ల సమస్యలను పరిష్కరించాలి



ఆంధ్ర ప్రగతి పాణ్యం ఫిబ్రవరి 10:
పాణ్యం మండలంలో వివో ఏ ల సమస్యల పైన డిఆర్డిఏ. వైయస్సార్ క్రాంతి పథకం .సీఈవో కి వినతి పత్రం అందజేయడం జరిగినదిపాణ్యం మండల కేంద్రంలో. వైయస్సార్ ఆసరా ప్రోగ్రాం కు హాజరైన. డి ఆర్ డి ఏ వైఎస్ఆర్ క్రాంతి పథకం. సీఈఓ మహమ్మద్ ఇంతియాజ్ కి .పొదుపు లక్ష్మీ ఆఫీసులో కాల పరిమితి సర్కులర్ రద్దు చేయాలని. హెచ్ ఆర్ పాలసీ అమలు చేయాలని. గుర్తింపు కార్డులు ఇవ్వాలని. ఉద్యోగ భద్రత కల్పించాలని. రాజకీయ జోక్యాన్ని నివారించాలని.గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని.వివోఏల సమస్య పైన సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వివో ఏ ల జిల్లా నాయకులు కే భాస్కర్ మండల నాయకులు పెద్దరాజు. విల్సన్ బాబు. రామలక్ష్మి. చంద్రావతి. రజిని .మహాలక్ష్మి విజయలక్ష్మి. శారద. తదితరులు పాల్గొన్నారు.

# బంగారపు తాళిబొట్టును వధువుకు అందజేసిన డాక్టర్ అశోక్ కుమార్..





దాచేపల్లి :
దాచేపల్లి మండలంలోని తంగెడ గ్రామంలో శనివారం కల్యాణ కానుకని చింతలపూడి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు చింతలపూడి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ అందించారు. చాట్ల కాశయ్య మరియమ్మ దంపతుల కుమార్తె హిమభారతి కి పెళ్లి కానుకని పురస్కరించుకొని బంగారపు తాళిబొట్టుతో పాటు పట్టుచీర, సారెను వధువు కి ఇచ్చి దీవించారు. కుల,మతాలు, పార్టీలకు అతీతంగా గురజాల నియోజకవర్గంలో ఆడబిడ్డలకు అండగా ఇస్తున్న కల్యాణ కానుకను ప్రజలు ఉపయోగించుకోవాలని డాక్టర్ అశోక్ కుమార్ సూచించారు. అనంతరం దాచేపల్లి మండలం గామాలపాడు గ్రామంలో వేంచేసి వున్న శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి, గోపయ్య స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి డాక్టర్ అశోక్ కుమార్ హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. డాక్టర్ అశోక్ తో పాటు ట్రస్ట్ సభ్యులు, తదితరులు ఉన్నారు

# వైసిపీ ప్రభుత్వం పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత.

**-టీడీపి, జనసేన రెండు జెండాల కలయికే రాష్ట్రభివృద్ధికి నాంది. -సినీ నటుడు పృద్వి రాజు.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 10:
రాష్టంలో 136 అసెంబ్లీ,21 ఎంపీ స్థానాలను టీడీపీ, జనసేన కూటమి గెలుచుకోబోతుందని సినీ నటుడు పృద్వి రాజ్ జోస్యం చెప్పారు.శనివారం నంద్యాల లో జరిగిన జనసేన కోసం మెగా ఫ్యాన్స్ కార్యక్రమం లో పాల్గొన్న పృద్వి రాజ్ మీడియాతో మాట్లాడుతూ పై విదంగా స్పందించారు.ఏపీలో ఏ జిల్లాకు వెళ్లిన గ్రామానికి వెళ్లిన నిశ్శబ్ద వాతావరణం, ప్రభుత్వం పైన తీవ్ర వ్యతిరేకత ఉందని, వై నాట్ 175 అన్న సీఎం 17 కు వచ్చారని ప్రముఖ సినీ నటుడు పృద్వి రాజు అన్నారు.రెండు జెండాల కలయికే రాష్ట్రభివృద్ధికి నాంది పలుకుతుందని ఆయన అన్నారు.వైసిపీలో ఒక్కడు పనికొచ్చేవారు లేరన్నారు. చంద్రబాబు నాయుడుకు బెయిల్ ఇవ్వగానే బయట 10 లక్షల మంది ప్రజలు బయట ఉన్నారన్నారు.సంబరాలు అంబటి రాంబాబు ఓ దరిద్రుడు, వాగటం, తిట్టడం తప్ప మంత్రిగా పనికి రాడు అనిల్ కుమార్ యాదవ్ పోలవరం గురించి ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు.ఏమి తెలుసు అనిల్ కుమార్ యాదవ్ కు,రెండు చోట్ల పవన్ ఓడిపోయాడని ప్రచారం చేస్తున్నారని, బీమవరం లో నైతికంగా పవనే కలిశారన్నారు. జగన్ రాష్టాభివృద్ధికి జగన్ పైసా ఖర్చు పెట్టాడు పిసినారి జగన్ అని అన్నారు. రైతులు చనిపోతే పవన్ కళ్యాణ్ సొంత డబ్బులు వారి కుటుంబాలకు ఇచ్చాడన్నారు. వైసిపీ అధికారం లోకి వస్తే అడవుల్లోకి వెళ్లాల్సిన పరిస్థితి వస్తదని ప్రజలు గ్రామాల్లో అంటున్నారని పృద్వి రాజ్ అన్నారు. కాబట్టి జగన్ ప్రభుత్వాన్ని ఓడగొట్టడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. సంబరాలు రాంబాబు కు, రోజాకు సీట్ లేదని వైసిపీ పార్టీ లో వాళ్ళ పరిస్థితి ప్రశ్నర్ధకమన్నారు.